తూర్పుగోదావరి

విజయవాడ, 1991 సెప్టెంబర్ 14

# ఉద్యోగం ఏజెన్సీలో ఉండేది పట్టణాలలో

[ఆంధ్రప్రభ ప్రతినిధి]

కాకినాడ, సెప్టెంబర్ 13: అట్టడుగున ఉన్న గిరిజనులకు అన్ని సదుపాయాలు కల్పించి వారిని జాతీయ జీవన స్రవంతిలో తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. గిరిజన అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ [ఐ.టి.డి.ఏ.] ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో గిరిజనులున్న ఎనిమిది జిల్లాల్లో ఈ సంస్థలు పనిచేస్తున్నాయి. వాటిలో తూర్పుగోదావరి జిల్లా ఒకటి. ప్రభుత్వ ప్రణాళికలో నిధులున్న వాటిని అమలు జరిపే అధికారులు, ఉద్యోగులు ఏజెన్సీ ప్రాంతాలలో నివసించకుండా పట్టణ ప్రాంతాలలో ఉంటూ వారానికి ఒకసారి వస్తూ పోతూ కాలక్షేపం చేస్తున్నారు.

ఏజెన్సీలో పని చేస్తున్నందుకు సిబ్బందికి అదనపు అలవెన్స్ ప్రభుత్వం ఇస్తున్నది. ఇవిగాక టి.ఎ., డి.ఎ., క్వార్టర్స్, కన్వేయన్స్ తదితర ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నది. వీటిని పొందుతూ, అధికారులు సిబ్బంది విధులకు హాజరవడం లేదని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా గిరిజన సంక్షేమం విషయంలో దశాబ్దాలు సాగినా ఆశించినంత అభివృద్ధి కన్పించడంలేదు.

ఏజెన్సీలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు చాలా మంది లేరు. కొద్ది మంది ఉన్నా వారు తమ సొంత వ్యాపకాలు చూసుకుంటున్నారు. పిల్లల చదువు పట్టించుకోవడం లేదు. 'అన్నలు' వస్తారనే భయం ఉండటంతో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సక్రమంగా భోజనం పెడుతున్నారు. లేకపోతే అది కూడా లభించేది కాదని గిరిజన బాలల తల్లి దండ్రులు చెప్పారు. ఇటీవల కాకినాడ విలేఖరుల బృందం ఏజెన్సీలో తిరిగి రాగా, అన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి.

ఏజెన్సీలో ఉద్యోగం ద్వీపాంతరవాస శిక్ష అని భయపడతారు ఉద్యోగులు. నక్సలైట్ల వల్ల వాళ్ళు గ్రామాలలోకి వెళ్ళలేకపోతున్నారని వారిని వెనకేసుకు వస్తున్నారు జిల్లా అధికారులు. కాని నెలకు పట్టుమని పది రోజులు కూడా ఏజెన్సీలో ఉండకుండా జిల్లా కేంద్రాల నుంచి రాకపోకలు సాగించే అధికారులే అత్యధికం.

ఏజెన్సీలో పని చేస్తున్నందుకు జీతంలో మూడో వంతు అదనంగా అలవెన్స్‌గా ఇస్తున్నది ప్రభుత్వం. మండల కేంద్రాలన్నింటిలో అన్ని వసతులు గల క్వార్టర్లున్నాయి. వీటికి నెలల తరబడి అద్దె బకాయి ఎగవేసి పోతుంటారు ఈ ఉద్యోగులు. అద్దె బకాయి వసూలు కోసం, ప్రభుత్వాలు కాగితాల మీద నడుస్తుంటాయి. కాగితాలను అటకెక్కించడం ఉద్యోగుల చేతిలో పని. ఐక గిరిజనాభివృద్ధి కేంద్రం రంపచోడవరంలో ఈ ఉద్యోగస్థుల పిల్లలకు ఒక పార్కు, ఒక షటిల్ కోర్టు, వినోదం కోసం ఐ.టి.డి.ఎ. నిధులతో ఒక డిష్ యాంటెన్నా కూడా నెలకొల్పారు. కేబుల్ టి.వి. చూస్తున్నారు. ఏజెన్సీలో మకాం ఉండే ఉద్యోగుల కంటే ఉండని ఉద్యోగుల గురించి అందరికీ తెలుసు. గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్, అడ్డతీగల బ్రాంచి మేనేజర్లు, రంపచోడవరం హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్, సంచార వైద్యశాల డాక్టర్, వెటర్నరీ డాక్టర్లు, హోమియోపతి డాక్టర్, గిరిజన సంక్షేమ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మారేడుమిల్లి పంచాయతీరాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, నగం మంది డిగ్రీ కళాశాల లెక్చరర్లు, రంపచోడవరం, అడ్డతీగల తప్ప మిగిలిన మండలాల ఎం.ఆర్.ఓ.లు అన్ని మండలాల ఎం.డి.ఓ.లు, వ్యవసాయాధికారులు, ఇందుకూరుపేట, ఆస్పత్రి, బ్యాంకు, స్కూలు ఉద్యోగులు, గిద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మిస్ట్రెస్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, సాయిల్ కన్సర్వేషన్ అసిస్టెంట్ ఇంజనీర్లు, ఆంధ్రా బ్యాంకు మేనేజరు గిద్దాడ, లాగరాయి వీరు ఏజెన్సీలో మకాం ఉండరు.

రాజమండ్రి, కాకినాడ, రావులపాలెం నుంచి అవసరమైనప్పుడు వచ్చిపోతుంటారు. అయ్యగారు క్యాంపులో ఉన్నారు. ఇదే మనకు దొరికే సమాధానం. అయ్యగారున్నా జీపు లేదు. పని చేయడం లేదు. ఇదీ వంక. ఉన్న ఒక రోజు చింతపండు, చీపుళ్ళు, డబుల్ కాట్ మంచాలు చేయించుకోవడంతో వారికి సరిపోతుంది. సాయిల్ కన్సర్వేషన్ శాఖ జీపు దొంగ కలప రవాణా చేస్తూ, పట్టుబడటం ఇటీవల పత్రికలలో వచ్చింది.

కొంత మంది ఉద్యోగులు క్వార్టర్లు తీసుకుని ఉన్నామనిపించుకుంటారు. ఆఫీసు పని పట్టించుకుని అయ్యగారితోపాటు రాజమండ్రికి ఉడాయిస్తారు. ఈ క్వార్టరు ఖర్చు కూడా ఎందుకని మొబైల్ మేజిస్ట్రేట్ ఏకంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో మకాం పెట్టారు. డాక్టర్లున్నదే సగం. వారు వారంలో రెండు మూడు గ్రామాలు తిరగాలి. డాక్టర్ తోపాటు ఆ గ్రామంలో ఉండవలసిన ఎ.ఎన్.ఎమ్., హెల్త్ ఇన్స్పెక్టర్ జీపు ఎక్కి బయలుదేరుతారు. ఒకవేళ జీపు పోతైనా, డాక్టర్ లేకపోయినా ఎవరూ కదలరు. గ్రామాలలో వైద్యులు వస్తారని గిరిజనులు చూసి చూసి విసిగివెళ్ళిపోతారు. పై అధికారులకు తగ్గట్టు ఉపాధ్యాయులు, వార్డెన్లు, ఎ.ఎన్.ఎమ్.లు, వి.డి.ఓ.లు అంతా మండల కేంద్రాలలోనే మకాం. అందరికీ మోపెడ్లు ఉన్నాయి. సంవత్సరం క్రితం 'కాకినాడ' వెళ్ళిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ద్వారా ఈ చిరుద్యోగులు గ్రామాలకు సరిగా రావడం లేదని నక్సలైట్లు హెచ్చరించి పంపారు. ఐక ఉన్న నాలుగు రోజులు వీరి శృంగారలీలల గురించి చెప్పతరం కాదు. దొరికినా తప్పించుకో గల దొంగలు వీరు. గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఒక ఉద్యోగి ఎనిమిదేళ్ళు తనతో కాపురం చేసి వదిలేశాడని ఒక మహిళ గిరిజన కాల ప్రాజెక్టు అధికారికి విన్నవించుకుంది. ఆయన విచారణ కోసం ఇంజనీర్‌కు పంపారు. ఇంజనీర్ ఆ ఫిర్యాదును బుట్ట దాఖలు చేశారు. ఆమె కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. కలెక్టర్ క్రిమినల్ చర్యలు తీసుకోవల్సిందిగా పోలీసు అధికారులను ఆదేశించారు. రంపచోడవరం పోలీసులు యాంటిసిపేటరీ బెయిల్ ఉందంటూ కొంత కాలక్షేపం చేసి నీరుగార్చారు.

ఏజెన్సీ ప్రాంతంలో అమలులో ఉన్న పాత శిక్షాస్మృతి ప్రకారం ముందస్తు బెయిల్ సౌకర్యం లేదు. కేసును దర్యాప్తునకు పోలీసుల బుకాయింపులివి. సిరిగంపాడులో ఒక గిరిజన యువతి పట్టుపరిశ్రమ శాఖలో ఉద్యోగి మీద ప్రాజెక్టు ఆఫీసరుకు ఫిర్యాదు చేసింది. ఆయన యథావిధిగా ఆ శాఖ అందరికీ ఫిర్యాదు పంపారు. అక్కడ అది బుట్టదాఖలైంది. ఆమె కేసు ఇప్పుడు సంవత్సరంన్నరగా మొబైల్ మేజిస్ట్రేట్ కోర్టులో నలుగుతున్నది. గిరిజన స్త్రీని ఉంచుకుని అప్పులు సంపాదించుకున్నందుకు యత్నించిన రాజవొమ్మంగి మండలం ఉపాధ్యాయుడిని గిరిజనాభివృద్ధి సంస్థ సస్పెండ్ చేసింది. అతని అప్పుల మీద హైకోర్టులో కేసు నడుస్తున్నది. కాని, అధికారుల చలువతో అతను మళ్ళీ ఉద్యోగం దక్కించుకున్నాడు. బూసిగూడెంలో ఒక గిరిజన 'స్త్రీ' కాపురం ఉండి [illegible] హాస్టల్ వార్డెన్ నుంచి ఆ స్త్రీ గ్రామస్థులు 8,000 రూ[illegible]రు.